ప్రజల మాట ప్రగతి బాట

చెన్నూర్ నియోజకవర్గం



మందమర్రిలో..బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌కు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

# చెన్నూర్ నియోజకవర్గంలో 74.61% పోలింగ్



చెన్నూర్ : సమయం ముగిసినప్పటికీ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లు



చెన్నూర్ రూరల్ : పాక్కూర్‌లో ఓటు వేసేందుకు చంటి బిడ్డతో వచ్చిన మహిళ

చెన్నూర్, నవంబర్ 30: చెన్నూర్, నవంబర్ 30: చెన్నూర్ నియోజకవర్గంలో 74.61శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో పురుషులు 94,074, స్త్రీలు 94,201, ఇతరులు 8కలపి మొత్తం 1,88,283 ఓటర్లు ఉండగా, అందులో నుండి పురుషులు 69,364, స్త్రీలు 71,111, ఇతరులు ఇద్దరు కలిపి మొత్తం 1,40,477మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చెన్నూర్ పట్టణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం నుంచే బారులు తీరారు. నియోజకవర్గంలో ఉదయం 9 గంటల వరకు 8.47శాతం, ఉదయం 11 గంటల వరకు 24.13శాతం, మధ్యాహ్నం 1 గంటల వరకు 43.07శాతం, మధ్యాహ్నం 3 గంటల వరకు 60.71శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ ముగిసిన తర్వాత ఎన్నికల సిబ్బంది ఈవీఎంలతో డిస్టిబ్యూషన్ సెంటర్‌కు చేరుకొని అప్పగించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**కోటపల్లి మండలంలో..**

కోటపల్లి, నవంబర్ 30 : కోటపల్లి మండలంలో 33 పోలింగ్ బూత్‌లలో ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం 4 గంటలకు ముగిసినప్పటికీ సిర్సా, జనగామ, రాజారాం, అన్నారం, పిన్నారం, బబ్బెరచెలుక గ్రామాల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో లైన్‌లో నిల్చున్నారు. కోటపల్లి ఎస్ఐ సురేశ్ కుమార్ పోలింగ్ బూత్‌లను సందర్శించి ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న దివ్యాంగులు**

కోటపల్లి మండలంలో దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివ్యాంగులు, వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఇబ్బందులు పడకూడదని వీల్ చైర్స్ ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు దివ్యాంగులు, వృద్ధులను పోలింగ్ బూత్‌ల వద్దకు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా చూశారు.

**చెన్నూర్ మండలంలో..**

చెన్నూర్ రూరల్, నవంబర్ 30: చెన్నూర్ మండలంలో 33 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కిష్టంపేటలో పోలింగ్ కేంద్రాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ సందర్శించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. కొమ్మెరలో ఎంపీపీ మంత్రి బాపు, దుగ్నెపల్లిలో జడ్పీటీసీ మోతె తిరుపతి, వెంకంపేటలో వైస్ ఎంపీపీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సమస్యాత్మక గ్రామాలైన బుద్ధారం, సంకారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ప్రత్యేక భద్రత ఏర్పాటు



మందమర్రి : బారులు తీరిన ఓటర్లు

చేశారు. చెన్నూర్ సీఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ ప్రసాద్ పోలీస్ సిబ్బందితో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు.

**జైపూర్ మండలంలో..**

జైపూర్, నవంబర్ 30: జైపూర్ మండల వ్యాప్తంగా మొత్తం 28 వేలకు పైగా ఓటర్లుండగా మధ్యాహ్నం సమయానికి 40 శాతం పోలింగ్ నమోదైంది. బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ మండలంలోని జైపూర్, ఇందారంలతో పాటు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రానికి వచ్చి క్యూలైన్ల ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు.

**రామకృష్ణాపూర్‌లో..**

రామకృష్ణాపూర్, నవంబర్ 30: క్యాతనపల్లి మున్సిపాలిటీలో మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది, గద్దెరాగడి, తిమ్మాపూర్‌తోపాటు రామకృష్ణాపూర్‌లో కేంద్రాలు ఏర్పాటు చేశారు. కొన్ని కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించగా సంబంధిత అధికారులు వెంటవెంటనే సరి చేశారు. దివ్యాంగులకు చక్రాల కుర్చీలు ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య ఆధ్వర్యంలో



మందమర్రి రూరల్: పొన్నారంలో సెల్ఫీ తీసుకుంటున్న మొదటి ఓటు వేసిన యువతులు

పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బొక్కల గుట్ట, పులిమడుగు గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపాలిటీలోని 7వ వార్డు పరిధిలోని 50వ నంబర్ పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ దంపతులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి/మందమర్రి రూరల్ నవంబర్ 30: మందమర్రి మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జైపూర్ ఏసీపీ మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా 11 గంటల



చెన్నూర్ : క్యూలైన్‌లో నిలుచున్న ఓటర్లతో మాట్లాడుతున్న బాల్క సుమన్

వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. మండల పరిధిలోని సండ్రోన్‌పల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వివి ప్యాడ్ పని చేయక పోవడంతో మరో వీవీప్యాడ్‌ను మార్చిన తరువాత పోలింగ్ ప్రారంభమయ్యింది. మధ్యాహ్నం ఓటర్లు భారీగా తరలి రావడంతో సాయంత్రం వరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జోరందుకుంది. గంటల తనబడి ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వివిధ పార్టీల శ్రేణులు ప్రచారంలో పోటీ పడ్డారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ, యువకులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు వారి బంధువులు, సిబ్బంది, స్వచ్ఛంద సంఘాల సహాయంతో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివ్యాంగులు కేంద్రానికి వచ్చేందుకు ప్రత్యేక వాహణాలతో పాటు వీల్ చైర్‌లను అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, మందమర్రి, రామకృష్ణాపూర్ ఎస్ఐలు చంద్రకుమార్, స్వరూప్ రాజ్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఓటరు సహాయ కేంద్రాలను పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేశారు.

**భీమారం మండలంలో 81.89%.**

భీమారం, నవంబర్ 30 : భీమారం మండల వ్యాప్తంగా 17 పోలింగ్ కేంద్రాల్లో 12680 ఓట్లు ఉండగా 10532 ఓట్లు పోల్ అయి. 81.89 శాతం పోలింగ్ నమోదు అయింది. రూట్ నంబర్ 15లో 4008 ఓట్లు ఉండగా 3453 ఓట్లు పోల్ అయ్యాయి. రూట్ 16 లో 3636 ఓటర్లు ఉండగా 3269 ఓట్లు పోల్ అయ్యాయి. రూట్ 17 లో 5036 ఓట్లు ఉండగా 3810 ఓట్లను వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ వచ్చి పరిశీలించారు



కోటపల్లి మండలం బబ్బె రచెలుక గ్రామంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



జైపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఐటీ ఉద్యోగులతో బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్



జైపూర్ : బారులు తీరిన ఓటర్లు



భీమారం : బారులు తీరిన ఓటర్లు




మందమర్రి : ఓటు వేసిన యువతులు



మందమర్రిలో ఓటు హక్కును వినియోగించుకున్న జబర్దస్త్ వెంకీ